ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 28.02.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. విద్యా కమిషన్ విడుదల చేసిన నివేదికను వెంటనే తిరస్కరించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

2. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో నిర్మాణ రంగం కీలక పాత్ర పోషిస్తోందని రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

3. కాకినాడ జిల్లాలో బాణసంచా తయారీ పరిశ్రమలో జరిగిన భారీ పేలుడులో 18 మంది మృతి చెందారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

4. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు ప్రారంభించాయి. ఇరాన్ లోని ప్రవాస భారతీయులు అప్రమత్తంగా ఉండాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ సూచించింది.

**BANDI SANJAY KUMAR**

విద్యా కమిషన్ విడుదల చేసిన నివేదికను వెంటనే తిరస్కరించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.... ప్రభుత్వం నియమించిన కమిషన్‌లో నిజమైన విద్యావేత్తలు లేరని, తీవ్రవాద భావజాలం గల వ్యక్తులు నాయకత్వం వహిస్తున్నారని ఆరోపించారు. దీంతో ఆ కమిషన్ విశ్వసనీయతపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల జీతాలను

తగ్గించాలని చేసిన సిఫార్సులు, కనీస ఉత్తీర్ణ మార్కులను 35 నుండి 45కు పెంచే ప్రతిపాదనపై మంత్రి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాల వల్ల ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పాఠశాలల దుస్థితిని ప్రస్తావిస్తూ, ప్రాథమిక సౌకర్యాలు, పారిశుధ్య కార్మికుల కొరత వంటి సమస్యలను కమిషన్ పట్టించుకోలేదని విమర్శించారు. అంతేకాకుండా రాష్ట్రంలో ప్రత్యేక విద్యా మంత్రి లేకపోవడాన్ని కూడా నివేదికలో ప్రస్తావించలేదని అన్నారు. విద్యా రంగాభివృద్ధికి ప్రయోజనకరమైన సంస్కరణలు అవసరమని, ప్రస్తుత నివేదిక ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మూల సమస్యలకు పరిష్కారాలను చూపించలేదని పేర్కొంటూ దానిని పూర్తిగా రద్దు చేయాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

DESK

**VEMULAVADA:**

రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల భాగస్వామ్యం ఉండాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి అన్నారు. వేములవాడ మండలం అగ్రహారంలోని జేఎన్టీయూ, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియామాలు, మత్తుపదార్థాలు, సైబర్ నేరాలపై ఆయన అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవటంతో ప్రమాదాలు నివారించవచ్చన్నారు. విద్యార్థినులు వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ కు ఫిర్యాదు చేయాలని ఏఎస్పీ సూచించారు.

PTC, RS

**KOMATIREDDY:**

రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో నిర్మాణ రంగం కీలక పాత్ర పోషిస్తోందని రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. భారత బిల్డర్స్ అసోసియేషన్ నిర్వహించిన 2025-26 జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణరంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. 2047 లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ఉన్నతమైన ప్రమాణాలతో రోడ్లు, ప్రభుత్వ భవనాలను

నిర్మిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆధునిక, మౌలిక సదుపాయాలు కల్పించడంలో తోడ్పడాలని మంత్రి పిలుపునిచ్చారు.

**DESK**

**<u>ఏలేటి మహేశ్వర్ రెడ్డి</u>**

రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో BJLP సమావేశం నిర్వహించారు. కామారెడ్డిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడి హేయమని, ఎమ్మెల్యేకే ఈ పరిస్థితి ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ, నిరుద్యోగ సమస్యలు, పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని నేతలు ఈ సమావేశంలో నిర్ణయించారు. బడ్జెట్ కేటాయింపుల్లో అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

పిటిసి, కామారెడ్డి

**FIREWORKS FACTORY:**

ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, వేట్లపాలెం గ్రామంలోని సూర్యశ్రీ బాణసంచా తయారీ పరిశ్రమలో ఈ మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 18 మంది మృతి చెందగా, మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. అత్యవసర సేవా బృందాలు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పడంతో పాటు రక్షణ చర్యలు చేపట్టారు. వెంటనే సంఘటన స్థలానికి వెళ్లాలని హోం శాఖ మంత్రి అనితకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

**DESK**

**DONALD TRUMP:**

అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు ప్రారంభించాయి. రాజధాని టెహ్రాన్ సహా పలు ప్రధాన నగరాలను లక్ష్యంగా చేసుకుని ఈ సైనిక చర్యలు చేపట్టారు. ఈ భారీ ఆపరేషన్ ప్రారంభమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధృవీకరించారు. అమెరికా జాతీయ భద్రతకు తక్షణ ముప్పులను నిర్వీర్యం చేయడం, తన పౌరులను ఇరాన్ ప్రభుత్వ చర్యల నుండి రక్షించడం ఈ దాడుల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి Israel Katz ముందస్తు దాడి చేపట్టినట్లు ప్రకటిస్తూ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. టెహ్రాన్‌లోని కార్యాలయాల సమీపంలో భారీ పేలుళ్లు సంభవించాయని, దట్టమైన పొగ కమ్ముకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ వైమానిక పరిధిని మూసివేసినట్లు, టెలికమ్యూనికేషన్ వ్యవస్థల్లో అంతరాయాలు ఏర్పడ్డాయని సమాచారం. దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ నుంచి ప్రయోగించబడిన క్షిపణులను గుర్తించినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. రెండు దేశాలు తమ పౌరుల భద్రత కోసం అత్యున్నత హెచ్చరిక చర్యలను అమలు చేస్తున్నాయి. ఇరాన్ లోని ప్రవాస భారతీయులు అప్రమత్తంగా ఉండాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ సూచించింది.

NSD

**KARIMNAGAR MAYOR:**

వికసిత్ భారత్ 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలపడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నట్లు కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంటరీ 2026 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... 1975 ఎమర్జెన్సీలో పౌర హక్కులకు భంగం కలగడం వంటి అంశాలను యువత తెలుసుకోవాలన్నారు.

బైట్ ... కొలగాని శ్రీనివాస్

PTC, KRM

**KISHAN REDDY:**

సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి G. కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఖాదీ, గ్రామీణ పారిశ్రామిక కమిషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఆధునిక యంత్రాలు, టూల్‌కిట్లు పంపిణి చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో గ్రామీణ యువత, మహిళలను శక్తివంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం శిక్షణ, బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నదని తెలిపారు. ఖాదీ ప్రోత్సాహంతో రికార్డు స్థాయిలో అమ్మకాలను జరిగినట్లు గ్రామీణ చేనేత కార్మికులకు లబ్ది చేకూర్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో స్వయం ఉపాధిని కలిగిస్తూ, సంప్రదాయ గ్రామీణ పరిశ్రమలను దేశ వ్యాప్తంగా బలోపేతం చేయడమే లక్ష్యమని మంత్రి చెప్పారు.

**DESK**

**SEETHAKKA**

న్యాయ వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం ఇంకా తక్కువగానే ఉందని పంచాయతీ రాజ్, మహిళా అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. విశ్వేశ్వరయ్య భవన్‌లో ఈరోజు జరిగిన మహిళా న్యాయవాదుల సదస్సు 2026లో సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ… న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యం పెరిగితే సమగ్ర న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తాను ఒక న్యాయవాదిగా సామాజిక, ఆర్థిక అడ్డంకులను అధిగమించి ఈ స్థాయికి చేరుకున్న అనుభవాన్ని వారితో పంచుకుంటూ, మహిళలు కూడా నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని మంత్రి పిలుపునిచ్చారు.

**DESK**

**<u>కడియం కావ్య</u>**

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. ఈరోజు స్టేషన్ గన్ పూర్, ముప్పారం గ్రామంలో బీసీ కాలనీలో ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, ఎస్సీ కాలనీలో V.O మహిళా భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మెరుగైన విద్యా వాతావరణం

కల్పించడం, మహిళలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే ఈ నిర్మాణాల ప్రధాన లక్ష్యమని ఎంపీ పేర్కొన్నారు.

పిటిసి జనగామ

**నేషనల్ సైన్స్ డే**

ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్.. 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్'ను ప్రపంచానికి చాటి చెప్పినందుకు గుర్తుగా ఈ సైన్స్ డే నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేటు పాఠశాలల్లో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులచే ఫిజిక్, బయాలజీ, జీవాలను, మాథ్స్ వంటి సబ్జెక్టులలో వివిధ ఆవిష్కరణలు తయారు చేసి ప్రదర్శింప చేసారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా, వ్యాప్తంగా పలు ప్రభుత్వం పాఠశాలలు, డిగ్రీ కళాశాలలో,
జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ను ప్రపంచానికి చాటి చెప్పినందుకు గుర్తుగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నోబెల్ బహుమతి గ్రహీత అయిన సి.వి రామన్ చిత్రపటానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

పిటిసి, నల్గొండ, సిరిసిల్ల, భద్రాద్రీ

**HARISH RAO:**

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో 80 శాతం ఉద్యోగాలను స్థానిక యువతకు కేటాయించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. కాజీపేటలో జరిగిన భారీ నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం స్థానిక ఉద్యోగ హక్కుల కోసం జరిగిన పోరాట ఫలితమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు హయాంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో 95 శాతం స్థానిక రిజర్వేషన్‌ను సాధించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వల్లే కోచ్ ఫ్యాక్టరీ వచ్చిందని, స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలు లభించేలా తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని హరీష్ రావు స్పష్టం చేశారు.

**DESK**

**ఇంటర్**

2026 తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సర పరీక్షలలో ఈరోజు ఇంగ్లీష్ పేపర్ సెట్-సీ పేపర్ తో నిర్వహించారు. ఈ పరీక్షకు 97.80 శాతం విద్యార్థులు హాజరయ్యారు. కరీంనగర్–1, సిద్దిపేట–1 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. ఇతర చోట్ల పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సక్రమంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు.



**DONALD TRUMP:** The United States and Israel launched a coordinated military offensive against Iran, targeting several major cities including Tehran. US President Donald Trump confirmed the commencement of this massive operation, stating its purpose is to neutralize imminent threats to American national security and protect its citizens from the Iranian regime. Simultaneously, Israeli Defense Minister Israel Katz announced a pre-emptive strike and declared a nationwide state of emergency. Witnesses in the Iranian capital reported massive explosions and thick smoke near the Supreme Leader’s offices, leading to the closure of Iranian airspace and significant telecommunications disruptions. In response to the strikes, the Israeli military identified incoming missiles launched from Iran, triggering sirens across various regions. Both nations have ramped up alert measures to ensure civilian safety against potential retaliatory fire from Iran or its regional allies as the conflict escalates. NSD 13

**PM RAJASTHAN:** In Ajmer, Rajasthan, Prime Minister Narendra Modi launched a nationwide HPV vaccination campaign specifically targeting 14-year-old girls to combat cervical cancer. The initiative began with the administration of vaccines to five girls in the presence of Chief Minister Bhajan Lal Sharma, Governor Haribhau Bagde, and other senior officials. Alongside this health drive, the Prime Minister inaugurated and laid the foundation stones for various developmental projects valued at over 16,000 crore rupees. During the event, the Prime Minister emphasized that his administration prioritizes the health and empowerment of women, viewing them as the backbone of every household. He highlighted that the vaccination campaign reflects a shift toward sensitive governance rather than mere power, building on several women-centric schemes introduced since 2014. NSD 14

**DAMODAR RAJANARASIMHA:** Health Minister Damodar Rajanarasimha officially inaugurated the a state-wide HPV vaccination campaign at King Koti District Hospital in Hyderabad today, marking the start of a three-month initiative. For the first month, vaccinations will be available at all government general hospitals, area hospitals, and community health centers. Subsequently, the program will expand to all primary health centers across the state. Medical experts have welcomed this essential health measure, which aims to safeguard young girls and women from the one-term risks of cervical cancer. DESK 8



**EMBASSY OF INDIA:** In response to the escalating regional security situation, India has issued a high-level advisory urging its nationals in Israel to exercise extreme caution. The Embassy of India in Tel Aviv advised citizens to strictly follow local safety protocols, stay near designated shelters, and avoid all non-essential travel within the country. Nationals are encouraged to monitor official emergency alerts and stay informed through local news channels. In case of any emergency, Indian nationals may contact the Embassy of India, Tel Aviv, through the 24×7 helpline – +972-54-7520711 and e-mail: cons1.telaviv@mea.gov.in. NSD 10

**KARIMNAGAR MAYOR :** Karimnagar Mayor Kolagani Srinivas inaugurated the Viksit Bharat Youth Parliament 2026 at SRR Government Degree College, organized under the Union Ministry of Youth Affairs. Addressing students, the Mayor emphasized Prime Minister Narendra Modi's vision to establish India as a

global leader by 2047. He encouraged the youth to actively contribute to national development and reflect on historical events like the 1975 Emergency to better value civil liberties. Students were encouraged to discuss democratic freedoms and their role in shaping India's future. //**Byte: Mayor//** PTC 9

**FIREWORKS FACTORY**: A massive explosion occurred on this afternoon at the Suryashree Fireworks factory in Vetlapalem, Samarlakota mandal of Kakinada district in Andhra Pradesh, reportedly claiming 18 lives and leaving eight others critically injured. The blast was so powerful that its sound was heard five kilometers away, causing structural damage to a nearby school and blanketing the area in thick smoke. Most of the victims are believed to be women working at the facility, Emergency services and fire engines were immediately deployed to the scene to extinguish the flames and conduct rescue operations. Andhra Pradesh Chief Minister Chandrababu Naidu, currently touring Vizianagaram, took stock of the situation and ordered Home Minister Vangalapudi Anitha to visit the site immediately. Local authorities, are currently supervising relief efforts while the injured receive treatment at nearby hospitals. DESK



**HARISH RAO** : During a massive protest in Kazipet, BRS Deputy Floor Leader Harish Rao demanded that 80 percent of jobs at the Kazipet Railway Coach Factory be reserved for local youth. He reminded the people that the state was achieved through the struggle for local employment rights. Rao highlighted that KCR previously secured presidential orders ensuring 95 percent local reservation in government jobs. He emphasized that the coach factory exists due to the formation of Telangana and insisted that the party will continue fighting to ensure these opportunities benefit the region's youth. DESK 8

**KISHAN REDDY:** Union Minister G.Kishan Reddy participated in a distribution ceremony at Secunderabad’s Classic Gardens, where modern machinery and toolkits were provided to unemployed youth through the Khadi and Village Industries Commission. He highlighted that under Prime Minister Narendra Modi’s leadership, the central government is focused on empowering rural youth and women by providing training and financial support through banks. By promoting Khadi, the government has achieved record-breaking sales, significantly benefiting rural weavers. This initiative aims to foster self-reliance

among the youth while strengthening the traditional cottage industry and enhancing local employment opportunities across the country. DESK 10

**SEETHAKKA:** Despite the symbolic representation of justice as a woman, female participation in the judiciary remains insufficient, said Minister for Panchayat Raj and Women Development, Dr. Dhanasari Anasuya Seethakka. She attended the Women Advocates Convention 2026 at Vishveshwarya Bhavan as the chief guest. Addressing a large gathering of female lawyers, she noted that She emphasized that increased female representation on the bench would lead to more comprehensive justice. Drawing from her personal journey as a lawyer, she shared how she overcame socio-economic barriers through hard work to reach her current position, urging women to take leadership roles in decision-making processes. DESK

**BANDI SANJAY** : Education Commission's report must immediately rejected, said Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar. He addressed the media at the BJP state office in Hyderabad, criticized the commission for lacking genuine educationists and being led by individuals with radical ideologies, questioning its overall credibility. The Minister expressed deep concern over recommendations to reduce teacher salaries and the proposal to increase minimum passing marks from 35 to 45, which he argued would unfairly disqualify underprivileged students from higher education. He further highlighted the deteriorating state of schools, noting the lack of basic supplies and scavengers, while pointing out that the commission failed to address the absence of a dedicated Education Minister in the state. Demanding meaningful reforms for the advancement of the education sector, he insisted that the current report offers no real solutions to the systemic issues plaguing government schools and should be discarded entirely.

**HEADLINES**

1. Union Minister Bandi Sanjay demands the immediate recall of the Education Commission's report, stating the commission lacks genuine educationists.
2. The construction sector is a vital pillar of Telangana's economic growth, says Minister Komatireddy Venkat Reddy.
3. A massive explosion takes 18 lives in Kakinada; rescue operations are underway.
4. The US and Israel launch a military offensive against Iran; the External Affairs Ministry issues a high-level advisory asking Indians to exercise extreme caution.

5. Jammu & Kashmir makes history by winning its maiden Ranji Trophy against Karnataka in the finals.